శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# నిష్పక్షపాతంగా ప్రవర్తించకపోతే రాబోయే రోజుల్లో చర్యలు తప్పవు విజయసాయిరెడ్డి



**నెల్లూరు రూరల్, మే 8, ప్రభాతవార్త** నిష్పక్షపతంగా అధికారులు వ్యవహరించకపోతే రాబోయే రోజుల్లో చర్యలు తప్పవని విజయసాయి రెడ్డి తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంగిస్తున్న టిడిపి నాయకులు పై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం మాగుంట లేఔట్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు పిలుపునిచ్చారు. అధికారులకు కంప్లైంట్ చేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు అని ఆయన ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో అధికారం పార్టీ వారికి తగిన బుద్ధి చెబుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికల భావాలను ఉల్లంగించి ప్రవర్తిస్తున్నారని వారిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడం లేదని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వారికి తగిన బుద్ధి చెబుతుందని ఆయన తెలిపారు. గడిచిన నాలుగేళ్లగా ప్రజల్లో లేని నాయకులు ఇప్పుడు వేల కోట్లతో ఎన్నికల బరిలో దిగి మేము గెలుస్తాం అని ప్రగల్బాలు పలుకుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు బుద్ధి చెప్పే రోజు దగ్గరలో ఉందని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

# కౌటింగ్ సెంటర్లు స్ట్రాంగ్ రూములు ఏర్పాట్లు పరిశీలన



**నెల్లూరు అర్బన్,మే8,ప్రభాతవార్త** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుకు కౌటింగ్ కేంద్రాల్లో అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం నెల్లూరు రూరల్ మండలం కనపర్తిపాడు గ్రామంలో ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న కౌటింగ్ సెంటర్లు,స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా కలెక్టర్ హరినారాయణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు భద్రరపచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా ఇంటర్నెట్ ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్‌లు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, రెవెన్యూ డివిజన్ అధికారి మలోల, సిటీ తహశీల్దార్ వెంకేటశ్వర్లు, రూరల్ తహశీల్దార్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవ చేసేందుకే రాజకీయాలలోకి వచ్చా



**బుచ్చి మే 8 ప్రభాతవార్త** నేను రాజకీయాలు చేసేందుకు రాలేదు ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయా లలోకి వచ్చానని తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని సాల్మాన్‌పురం గ్రామంలో పర్యటించిన సందర్భంగా ఆమె మాట్లాడుతు చంద్రబాబునాయుడు విజన్ గల నాయకుడని ఆమె ప్రశంసించారు. ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే సమస్యలన్ని వెంటనే పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. సాల్మాన్‌పురంలో త్రాగునీటి సమస్య, స్మశానం సమస్య ఉంది దీనిని నేను మన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ప్రతి ఒక్కరు ఒక్కసారి ఆలోచించంచాలని అన్నారు. చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ పథకాలు అద్భుతమైనవని ఆమె కొనియాడారు. మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచితం, మూడు గ్యాస్‌సిలిండర్లు ఉచితం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ,మెగా డిఎస్‌సి, పారిశ్రామికంగా రాష్ట్రాభివృద్ధి ఇవ్వన్ని జరుగుతాయని ఆమె తెలిపారు. ప్రజలందరు టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్దులను గెలిపించాలని కోరారు .ఈకార్యక్రమంలో భాగంగా ఆమె చెల్లాయపాళెం వడ్డిపాళెం, కనిసిరిపాళెం, 17 వవార్డు, రామకృష్ణా నగర్‌లలో పర్యటించగా ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, మండలపార్టీ అద్యక్షులు ఎంవి శేషయ్య, నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయు డు, రామానాయుడు, తాళ్ళనరసిం హస్వామి, చిలకాబాలకుమార్, దుగ్గిశెట్టి హరినాద్, తమ్మిరెడ్డి మల్లికార్జున, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, సాల్మాన్‌పురం నాయకులు బి.నరసింహారెడ్డి, కొండారెడ్డి, రమణారెడ్డి, రఘురామిరెడ్డి, మహేష్, బిజెపి నాయకులు రామిశెట్టి మోహన్, కాసా శ్రీనివాసులు, జనసేన మండల అద్యక్షులు మాదవ్, పాల్గొన్నారు.

## మా గడపకు మళ్ళీ ఫించను అందించండయ్యా



**అనంతసాగరం,మే8,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రిగా వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి గడపదాటకుండానే ఐదేళ్ళపాటు ఫించను నగదు అందించారు. చంద్రబాబు మాలాంటి వృద్ధులను ఇబ్బంది పెట్టేలా వాలంటీర్ వ్యవస్థ సేవలందకుండా మాకు పించను కష్టాలు తెచ్చారయ్యా మళ్ళీ జగనన్న మీరు అధికారంలోకి వచ్చి మా గడపకే మళ్ళీ పించను అందించడయ్యా అంటూ పలువురు పించనుదారులు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డితో తమ అభిమానాన్ని పంచుకన్నారు. బుధవారం మేకపాటి మండల కేంద్రమైన అనంతసాగరంలో మార్నింగ్ వాక్ చేస్తూ ప్రతి ఒక్కరిని పలుకరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలసి పలు కాలనీల్లో పర్యటించిన మేకపాటి ప్రజలను పలుకరిస్తూ ముందుకు సాగారు. ఈసందర్భంగా పలువురు పెన్షన్‌దారులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ వృద్ధులు, దివ్యాంగులైన తమలాంటి వారికి ఎలాంటి కష్టం లేకుండా జగన్మోహన్‌రెడ్డి పెన్షన్ అందించారని మళ్ళీ జగనన్న ప్రభుత్వం వస్తేనే తమకు పెన్షన్ కష్టాలు తప్పుతాయన్నారు. విక్రమ్‌రెడ్డి ఎన్నికల ఖర్చుకోసం తమ పెన్షన్‌ను నగదులో సగం అందజేసి మేమంతా మీవెంట ఉన్నామంటూ ఆప్యాంగా మాట్లాడుతూ ప్రోత్సహించారు. రానున్నది జగనన్న సంక్షేమ ప్రభుత్వమేనని మీ అందరికి గడప దాటకుండానే పెన్షన్ అందిస్తామనాు. మే 13న జరిగే ఎన్నికల్లో ఓటుఫ్యాన్ గుర్తుకువేసి గెలిపించాలన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీజీ ఫలితాల్లో యూనివర్శిటీ టాపర్లుగా కృష్ణచైతన్య విద్యార్థులు



**నెల్లూరు,మే8 ప్రభాతవార్త-విద్య** విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన పిజీ ఆర్గానిక్ కెమిస్ట్రీ ద్వితీయ సెమిష్టర్ ఫలితాల్లో నగరంలోని స్థానిక కృష్ణచైతన్య పీజీ కళాశాల విద్యార్దులు యూనివర్శిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచి ప్రథమ ర్యాంకులు కైవశం చేసుకున్నారు. ఆర్గానిక్ కెమిస్ట్రీఫలితాల్లో కె.జ్ఞానదీపికి 90శాతం మార్కులతో యూనివర్శిటీ ప్రథమ స్థానాన్ని కైవశం చేసుకుంది. అలాగే వి.శ్రావణి 87శాతం మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించింది. ఈ సందర్బంగా విద్యార్దులను కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ ఆర్‌వి.కృష్ణారెడ్డి, పి.రాణా ప్రమోద్‌రెడ్డిలు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు తమ విద్యార్ధులు యూనివర్శిటీ స్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించటం గర్వకారణమన్నారు. అత్యుత్తమ శిక్షణను అత్యల్ప ఫీజులతో అందించే ఏకైక విద్యాసంస్థ తమదేని, ఒత్తిడి లేని విద్యను అందించటం ద్వారా ఇంతటి ఘన విజయాలు సాధించగలిగామని పేర్కొన్నారు. కళాశాల డీన్ టి.జ్యోతి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అవకాశం

**నెల్లూరు అర్బన్,మే8,ప్రభాతవార్త** భారత ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో గురువారం ఫెసిలిటేషన్ కేంద్రాలు పనిచేస్తాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకోని వారు ఆర్వో కార్యాలయాల్లోని ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకోవచ్చునన్నారు. ఈ మేరకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం తెలిపాలని అధికారులకు సూచించారు.

# మే 13న పోలింగ్‌కు పూర్తిస్థాయిలో సన్నద్ధం కండి

**పొరపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలి**
**పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి**
**ఎన్నికల సంఘం నిబంధనలు తప్పకుండా అమలుచేయాలి**
**నూరుశాతం పారదర్శకంగా,స్వేచ్ఛగా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలి**
**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హరినారాయణన్**



**నెల్లూరు అర్బన్,మే8,ప్రభాతవార్త** మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని రిటర్నింగ్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ సూచించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుండి మే 13న జరగనున్న పోలింగ్ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు కలెక్టర్ దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నిక ప్రక్రియలో అత్యంత కీలక ఘట్టమైన పోలింగ్ ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సకాలంలో చేపట్టాలన్నారు. స్వేచ్ఛగా, శాంతియుతంగా పోలింగ్ జరిగే విధంగా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6గంటల తర్వాత బయట ప్రాంతాల నుండి వచ్చిన వారు ఎవ్వరూ జిల్లాలో ఉండకూడదని, అన్ని లాడ్జీల్లో తనిఖీలు చేపట్టాలన్నారు. 144సెక్షన్ అమలులో ఉంటుందని, జనాలు గుమికూడొద్దని, పోలింగ్ రోజు ఓటరు అసిస్టెంట్ బూత్‌ల వద్ద ఇద్దరి కంటే ఎక్కువమంది ఉండకూడదన్నారు. మీడియా అథంటికేషన్స్ లెటర్స్ ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని, ఒకేసారి ఎక్కువమందిని కాకుండా పరిమితి మేరకు పంపాలన్నారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమణపై ఎవైనా ఫిర్యాదులు ఉంటే వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, విచారణ జరిపిన తరువాత సమా చారశాఖ ద్వారా పూర్తిస్థాయి ప్రకటన ఇవ్వాలన్నారు. ఎలక్షన్ డేటాన చాలా జాగ్రత్తగా భద్రపరుచుకోవాలన్నారు. ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఆధారాలను సేకరించి జాగ్రత్త చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కుర్చీలు, టెంట్లు, మంచినీటి సౌకర్యాలు సమకూర్చాలన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇబ్బందులు లేకుండా వీల్‌చైర్స్ ఏర్పాటుచేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో రెండుయూత్, రెండు వృద్ధుల, రెండు మోడల్ పోలింగ్ కేంద్రాలను అందంగా ముస్తాబు చేసి ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లను చైతన్యపరిచేలా ఓటరుచైతన్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పులను త్వరగా పంపిణీచేయాల న్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ రోజుకు ముందు, తర్వాత రోజుల్లో చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లు, లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలు తూచా తప్పకుండా పాటించాల న్నారు. ఓటర్లకు స్వేచ్ఛగా, పారదర్వ కంగా, శాంతియుతంగా ఎన్నికల విధులు నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ కాన్ఫరెన్స్‌లో డిఆర్‌వో లవన్న, ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, నోడల్ అధికారులు బాపిరెడ్డి, సాల్మన్‌రాజు, చంద ర్, పద్మావతి, కన్నమనాయుడు, రాజశేఖర్, సదారావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి -సంక్షోభానికి వ్యత్యాసాన్ని గుర్తించి ఓటేయండి



**అనంతసాగరం,మే8,ప్రభాతవార్త :** అనంతసాగరం మండలంలోని మంచాలపల్లి, కమ్మవారిపల్లి, పికెపాడు, సోమశిల గ్రామాల్లో ఆత్మకూరు నియో జకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికి గజమాలలతో సత్కరిస్తూ తమ గ్రామాల్లోకి ఆహ్వానించారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్ళిన ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రజలను మే 13న జరగనున్న ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి జగనన్న సారధ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రనజలకు తెలియజేస్తున్నామని రానున్న ఐదు సంవత్సరాల్లో ఏం చేస్తామో ప్రతి గ్రామానికి మానిఫెస్టో సిద్ధం చేసి పూర్తి చేసే బాధ్యత తీసుకున్నామన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు 2014లో రుణమాఫీ అన్నాడని మూడు సెంట్ల స్థలం, ఇంటింటికో ఉద్యోగం , డ్వాక్రా రుణమాఫీ అంటూ 600హామీలు ఇచ్చి ఎన్నికల్లో విజయం సాధించారని 7సంవత్సరాల పాలనలో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఎన్నికల సమయంలో పసుపు కుంకుమపేరుతో మోసం చేయాలని చూస్తే ప్రజలు ఓటుతో బుద్ధిచెప్పారన్నారు. దేశంలోనే మానిఫెస్టోలో ప్రకటించిన ప్రతి హామీని పూర్తిచేసి అందరిచేత సెభాష్ అనిపించుకన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ప్రజలందరికీ సంక్షేమాన్ని అందించి ధూర్యంగా ఓటు అడుగుతున్నారన్నారన్నారు. 3లక్షల కోట్లు ఎలాంటిఅవినీతి కి తావులేకుండానే ప్రజలందరికి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నదేనన్నారు. ఐదు సంవత్సరాలు పత్తాలేని తెలుగుదేశం నాయకులు కరోనా సమయంలో సైతం ప్రజలను మరచిపోయారని , ఇప్పుడు నియోజకవర్గంలో ప్యాకేజీ రాజకీయాలు మొదలుపెట్టి నాయకులను ప్రలోభ పెడుతున్నార న్నారు. ముఖ్యమంత్రి జగనన్న సారధ్యంలో తక్కువ సమయంలోనే 80వేల ఎకరాల భూసమస్యలను పరిష్కరించి రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామానికి మానిఫెస్టో సిద్ధం చేశామన్నారు. ఈగ్రామాల్లో ప్రజలు కోరిన విధంగా మినిషెల్టర్, సిమెంటురోడ్లు , మౌళిక సదుపాయాలు, స్మశాన అభివృద్ధి తదితర పనులను గుర్తించామని వాటన్నింటిని పూర్తిచేసేందుకు ప్రజవలు మే 13 జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తననను, ఎంపిగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కావ్య సంకల్పం,బాబు సూపర్ సిక్స్‌తో కావలిలో టిడిపి గెలుపు ఖాయం !



**కావలి, మే 8 ప్రభాతవార్త** కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి సంకల్పం, చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలతో కావలిలో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని ప్రముఖ సినీ నటులు నారా రోహిత్ తెలిపారు. కావలి రూరల్ మం డలంఆనెమడుగు, మొండిదిన్నెపాళెం, కట్టకింద పాళెం, బైనేటివారిపాళెం, తాగేటివారిపాళెం, సర్వాయపాళెం పంచాయతీలో బుధవారం టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డికి మద్దతుగా సినీ నటులు నారా రోహిత్, హాస్యనటులు రోలర్ రఘు, కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సినీ నటులు, హాస్యనటులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారన్న విషయం తెలుసుకుని జనం తండోపతండాలుగా తరలి వచ్చారు. భారీ గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చారు. భారీ జనంతో రోడ్లు కిక్కిరిసిపోయాయి. ప్రజలనుద్దేశించి సినీ నటులు నారా రోహిత్ తనదైన శైలిలో మాట్లాడి అందరిని ఆకట్టుకున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదని మండిపడ్డారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా వుండాలన్నారు. అభివృద్ధి ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. సైకో జగన్‌రెడ్డి పాలన పోవాలన్నారు. సైకిల్ పాలన వస్తే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని ప్రజలు ఓడించేందుకు సిద్ధమైపోయారన్నారు. కావలి ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డిని, నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు కారణంగా ఇళ్లు, స్థలాలు కోల్పోయే వారికి నష్టం జరగకుండా చూస్తామన్నారు. మీకు అండగా వుండి మీ స్థలాలు, పొలాల ఇబ్బందులను తొలగించే ప్రయత్నం తప్పక చేస్తానన్నారు. రాష్ట్రం రాక్షస పాలన నడుస్తుందన్నారు. ఈ అరాచక పాలన అంతమొందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన వుందన్నారు. ప్రజల ఆస్తుల్ని దోచుకోవడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చారన్నారు. జగన్‌రెడ్డికి దోచుకున్నది సరిపోక ప్రజల ఆస్తులను కూడా దోచుకోవడానికి సిద్ధమైపోయాడన్నారు. మనకు ఇచ్చే పాస్‌పుస్తకాలపై, హద్దు రాళ్ళపై కూడా జగన్ ఫోటో ఎందుకు వుంటుందని ప్రశ్నించారు. మనం కష్టపడి సంపాదించుకున్న ఆస్తులు కోల్పోయే ప్రమాదం వుందన్న విషయం ప్రజలు గుర్తించాలన్నారు. నాసిరకం మద్యం తీసుకొచ్చి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. పదేళ్లుగా ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమి లేదని మండిపడ్డారు. తుమ్మలపెంట రోడ్డుకు మోక్షం కల్పించలేదన్నారు. ప్రతినిత్యం వేలాది మంది మత్స్యకారులు, ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారన్నారు. రోడ్డు దుస్థితి కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని కావ్య ఆవేదన వ్యక్తం చేశారు. గ్రావెల్, మట్టి, ఇసుక ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి దోపిడీ చేశాడన్నారు. రోడ్లు, కరెంటు కూడా లేదన్నారు. ఏ ఊరు ఎక్కడ వుందో ఎమ్మెల్యేకు తెలియదన్నారు. అయితే మంచిమట్టి ఎక్కడ దొరుకుతుందో మాత్రం చెప్పగలిగిన దిట్ట అని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలపై ప్రతి ఇంట సంతోషాలు వెల్లివిరిస్తాయన్నారు. కేవలం మరో ఐదు రోజులు కష్టపడితే ఐదేళ్ల స్వేచ్ఛా స్వాతంత్రానికి నాందిపలుకుదామన్నారు. మే 13న జరిగే పోలింగ్, జూన్ 4న వచ్చే మెజార్టీని మాత్రమే చూస్తున్నామని అందరు కష్టపడి పనిచేయాలన్నారు. స్నేహితులు, బంధువులు, ఇరుగుపొరుగు వారిని కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేయమని అభ్యర్దించాలన్నారు. నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపిగా భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కావలి కాలకేయుడు ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆయన భరతం కావలి ప్రజలు పట్టాలన్నారు. స్వాతిముత్యంలో అమాయక కమలహాసన్‌లాగా వచ్చి రక్తం రుచి మరిగిన క్రూరమృగంగా మారి తన ధ్వంస రచన ద్వారా నియోజకవర్గాన్ని పీల్చిపిప్పి చేసిన ప్రతాప్‌రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి పనులు మంజూరు చేయించుకోవడం చేతగాని ప్రతాప్‌రెడ్డి తాము తీసుకొచ్చిన వాటిని ధ్వంసం చేసి రాక్షసానందం పొందారని వంటేరు దుయ్యబట్టారు. 1999లో తనకు వచ్చిన మెజార్టీకన్నా రెట్టింపు ఇచ్చి కావ్యను ఎమ్మెల్యేగా చేసుకుంటే కావలికి ప్రత్యేక గౌరవం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఆవుల రామకృష్ణ, ఉప్పాల వెంకట్రావు, కండ్లగుంట మధుబాబునాయుడు, నాయుడు రాంప్రసాద్, బిజెపి నేతలు కందుకూరి వెంకట సత్యనారాయణ, మామిడి వెంకటేశ్వర్లు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కావాలంటే చంద్రబాబు నాయుడు రావాలి



**అనంతసాగరం,మే8,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రావాలి అని నెల్లూరు జిల్లా తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అనంతసాగరం మండలంలో ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి తో కలసి ఎన్నిక ల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని శంకరనగరం, లక్కరాజుపల్లి, రేవూరు, మినగల్లు, కొత్తపల్లి, దేవరాయపల్లి, లింగంగుంట, అనంతసాగరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు , కార్యకర్తలు , ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. అడుగడుగునా బాణా సంచాతో పూల వర్షం మధ్య వేమిరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రచార రథంపై మాట ఆలడుతూ ప్రజల అభిమానం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి వల్లే సాధ్యమవుతుందనాన్నరు. గతంలో ఆనం ఏవిధంగా అభివృద్ధి చేశారో మీకు తెలుసని అనుభవం ఉన్న వ్యక్తి అని అలాంటి నాయకుడిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈప్రాంతం బాగుపడుతుందన్నారు. మేకపాటి కుటుంబం ఈ నియోజకవర్గానికి ఏం చేశారని ప్రశ్నించారు. గత పదేళ్ళుగా ఎలాంటి అభివృద్ధి చేయకుండా ప్రజల జీవితాలను బుగ్గిచేశారన్నారు. 14వ తేదీ నుంచి మేకపాటి విక్రమ్‌రెడ్డి అడ్రస్ కూడా ఉండదని ఫోన్ చేస్తే మాట్లాడే పరిస్థితిలో ఉండదన్నారు. తెలుగుదేశం పార్టీ మానిఫెస్టోని ప్రజలకు వివరించారు. ప్రజలందరూ గమనించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆనం రామనారాయణరెడ్డిని , ఎంపిగా తనను గెలిపించాలని కోరారు. అనంతరం ప్రచారంలో భాగంగా ఆనం రామనారాయణరెడ్డి ప్రసంగించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎన్‌డిసిసిబి చైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ జనసేన అధ్యక్షుడు నలిశెట్టి శ్రీధర్, మండల టిడిపి అధ్యక్షురాలు మునగపాటి సునీత, సుబ్బరాజు, మన్యం రవికుమార్‌రెడ్డి, రాపూరు జనార్ధన్‌రెడ్డి , ఏగు పెంచలయ్య, ప్రసాద్‌నాయుడు, ఓబులురెడ్డి, టిడిపి అభిమానులు, జనసేన కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్‌ని కలిసిన మాలకొండారెడ్డి, సాయిప్రసాద్



**కావలి రూరల్, మే 8 ప్రభాతవార్త :** కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇ.సుధాకర్‌ని బుధవారం ఆయన ఛాంబర్‌లో లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి, లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకెను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాలకొండారెడ్డి, సాయిప్రసాద్‌లు మాట్లాడుతూ న్యాయవ్యవస్థకు వన్నెతెచ్చే న్యాయ సేవలు అందించాలని కోరారు.

## కొత్తపల్లి వైసిపి సర్పంచ్ చిమ్మిలి శ్రీహరినాయుడు టిడిపిలో చేరిక



**కావలి రూరల్, మే 8 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం కొత్తపల్లి సర్పంచ్ చిమ్మిలి శ్రీహరినాయుడు, ఆయన తండ్రి సీనియర్ వైసిపి నాయకులు చిమ్మిలి అంకబాబు, మరికొందరు బుధవారం టిడిపిలో చేరారు. కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఎ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి సమక్షంలో వారు టిడిపి తీర్ధం పుచ్చుకున్నారు. వీరికి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పించి అండగా వుంటానని కావ్య హామీ ఇచ్చారు. అనంతరం సర్పంచ్ చిమ్మిలి శ్రీహరినాయుడు, చిమ్మిలి అంకబాబులు మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఒక సర్పంచ్‌గా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని అడగడం జరిగిందని తెలిపారు. పదేపదే అడుగుతుండటంతో మాపై కక్ష పెంచుకోవడం జరిగిందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు, చిన్నచిన్న పనులు కూడా చేసుకోకపోతే వైసిపి పార్టీలో వుండడం దేనికని తెలిపారు. వైసిపి పాలనలో అసలు అభివృద్ధే లేదన్నారు. కావ్య కృష్ణారెడ్డిపై నమ్మకంతో ఆయన చేస్తున్న కార్యక్రమాలు చూసి టిడిపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలలో కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.

## జెడి హైర్స్ అధినేత జవాంగుల మల్లికార్జున టిడిపిలో చేరిక



**కావలి రూరల్, మే 8 ప్రభాత వార్త :** కావలి పట్టణం 23వ వార్డు మాజీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే వం టేరు వేణుగోపాల్‌రెడ్డి ప్రియశిష్యుడు జెడి హైర్స్ అధినేత జవాంగుల మల్లికార్జునరావు తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్రల సమక్షంలో టిడిపిలో చేరారు. ఆయనకు టిడిపి కండువ వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ కావలి నియోజకవర్గ ఎన్డీఎ కూటమి టిడిపి అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డిపై నమ్మకంతో టిడిపిలో చేరడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలలో ఎన్డీఎ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు టిడిపి అధ్యక్షులు వర్దినేని వెంకటేశ్వర్లనాయుడు, మహేష్‌నాయుడు, సాదు శ్రీధర్, వార్డు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**నెల్లూరు టౌన్, మే 8, ప్రభాతవార్త :** సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం సేవా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు నగరం అయ్యప్ప గుడి గుర్రం బాలయ్య కళ్యాణ మండపం వద్ద మంచి నీటి చలివేంద్రాన్ని సీమాంధ్ర సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర ఉల్లిపాయల శంకరయ్య ప్రారంభించారు. మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు తీవ్ర స్థాయిలో ఉన్నందున వేసవి తాపం నుంచి ఉపశమన కల్పించేందుకు మంచినీటి చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అవసరం ఉన్న చోట్ల మరికొన్ని చలి వేంద్రాలు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. వృధా అనాధ, దివ్యాంగుల కొరకు సేవా కమిటీ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. వేసవి కాలం పూర్తయ్యే వరకు చలివేంద్రం కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్.ప్రభాకర్‌రాజు, మాధవరాజు, మధు, సీహెచ్ విజయ్ కుమార్, ఎన్.విజయ్, కే.సుబ్రహ్మణ్యం, పి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు రక్షణ ఏది



**నెల్లూరు, మే 8, ప్రభాత వార్త - వైద్యం :** రాష్ట్రం లో ప్రజలకు రక్షణ కరువై ఎందని, వారిని రక్షించాల్సిన ఈ వైసిపి ప్రభుత్వం, ఆ పార్టీ నేతలు లా అండ్ ఆర్డర్‌నే అస్తవ్యస్తం చేశార ని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టిడిపి ఎమ్మెల్యే అ భ్యర్ధి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె పొం గూరు సింధూర ఆరోపించారు. మంగళవారం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఆమె నెల్లూరు సిటీ 7వ డివిజన్‌లోని నాగేంద్ర నగర్, సెట్టిగుంట రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఆమె డివిజన్‌లోని ప్రతి ఇంటికెళ్లి, టిడిపి మేనిఫెస్టోను వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై ఓటేసి నాన్నని ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపిగా ఆశీర్వదించాలని విజ్ఞ ప్తి చేశారు. ఈ సందర్భంగా సింధూర పొంగూరు మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వంలో మాజీ సిఎం చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి పొంగూరు నారాయణలు ఎంతో శ్రమించి మన రాష్ట్రానికి పరిశ్రమలు, ప్రాజెక్టులను తీసుకువచ్చారన్నారు. ఆ తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం వాట న్నింటిని ఆపేసి, టిడిపి శ్రమను అంతా వృధా చేసిందని మండి పడ్డారు. తెలుగు వారు మన ఆంధ్ర రాష్ట్రం లో తప్ప, ప్రపంచంలో అన్నీ రాష్ట్రాల్లో ఎంతో బాగున్నారన్నారు. ఇటీవల నెల్లూరులో పర్యటించిన చంద్రబాబు నాయుడు నెల్లూరు సిటీ, శ్రీసిటీని, తిరుపతిని ఓ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ చేసి, ఇక్కడుండే వారందరికీ మంచి ఉద్యోగాలు కల్పించి వారి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఫించనుదారులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ఏవేవో కుంటుసాకులు చెప్పి ఫించన్లను ఎత్తేశారన్నారు. దీని కారణంగా ఎంతో మంది నిరుపేద లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా ఫించన్లు సక్రమంగా ఇవ్వకపోవడంతో, వృద్ధులు, వికలాంగులు బ్యాంకుల చుట్టూ ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతూ నరకం అనుభవిస్తున్నారన్నారు. ప్రధానంగా టిడిపి అధికారంలోకి రాగానే వృద్ధులకు 4 వేలు పెన్షన్, వికలాంగులకు 6 వేల పెన్షన్‌ను ఏప్రిల్ నుంచే అమలులోకి తీసుకువస్తామని చంద్రబాబు వాగ్దానం చేశారన్నారు. నేరుగా లబ్ధిదారుల ఇంటికే ఫించను వచ్చేలా ప్రణాళికలు రూపొందించారన్నారు. అలాగే పూర్తి అంగవైకల్యమైతే వారికి నెలకి రూ. 15 వేలు ఇస్తామని చెప్పారన్నారు. బీసీ, మైనారిటీ, ఎస్టీ, ఎస్సిల వర్గాల వారందరిని 50 ఏళ్లకే ఫించనుకు అర్హులయ్యేలా చూస్తామన్నారు. దేశంలోనే హైదరాబాద్‌ని ఒక మహానగరంగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబుదేనన్నారు. మే 13న ప్రజలందరూ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని. ఎమ్మెల్యేగా నారాయణను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## బీసీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** బీసీల సంక్షేమానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో వారి అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారని, మరలా అటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని గౌడ సంఘం నాయకులు డి. విజయ్‌కుమార్ తెలిపారు. కోవూరు మండల పరిధిలోని మోడేగుంట, చెర్లోపాలెం గ్రామాల్లోని పలు ప్రాంతాల్లో బుధవారం పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ అభ్యర్థిగా ప్రశాంతిరెడ్డి గెలుపు తథ్యమనే సూచికలు అడుగడుగునా కనిపిస్తున్నాయన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. ఈ రాష్ట్రానికి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడితేనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు డి. మురళీమోహన్, ఏ. వెంకటేశ్వర్లు, డి. శ్రీనివాసులు, బి. సుధీర్, వై. గౌతమ్, విజయ్, తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న భారీ ర్యాలీ



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు పంచాయతీలో బుధవారం కోవూరు అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రజలు నాయకులు, కార్యకర్తలు పూలవర్షం కురిపిస్తూ గుమ్మడికాయల దిష్టి తీస్తూ అడుగడుగునా హారతులు ఇస్తూ ఈ ర్యాలీ కార్యక్రమం వేగూరు పురవీధుల్లో కొనసాగింది. ఈ ర్యాలీలో వైసీపీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు ఉండి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు.

## కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** కోవూరులోని రెవెన్యూ కార్యాలయంలో రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ బుధవారం కూడా కొనసాగింది. కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హాలు స్థానిక ఆర్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్‌ను పరిశీలించారు. గురువారంతో ఈ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగుస్తుందని, అత్యవసర సర్వీసులు అయిన వైద్య ఆరోగ్య శాఖ, రైల్వే, రవాణా శాఖలకు సంబంధించిన ఉద్యోగులు గురువారం లోగా తమ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ప్రాంగణంలో వైద్య సౌకర్యం, మంచినీటి సౌకర్యం కల్పించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ కమిషనర్ రమణబాబు, ఏఈఆర్వో, కోవూరు తహసీల్దార్ విజయశ్రీ, ఖర్చుల నోడల్ అధికారి, విడవలూరు తహసీల్దార్ శ్రీనివాసరావు, ఈవీఎం నోడల్ అధికారి, ఇందుకూరుపేట తహసీల్దార్ రమేష్‌బాబు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు మధుసూదన్‌రావు, రవికుమార్‌లు ఉన్నారు.

## వైసీపీలో తిరిగి చేరిన 12వ వార్డు సభ్యులు



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీకి సంబంధించిన 12వ వార్డు సభ్యులు శ్రీనివాసులు ఇటీవల తెలుగుదేశం పార్టీ ప్రలోభాలకు గురై బలవంతంగా తీసుకెళ్లి ఆ పార్టీ కండు వా కప్పారని, తిరిగి వైసీపీలో కొనసాగాలని శ్రీనివాసులు నిర్ణయించుకుని బుధవారం మండల పార్టీ అధ్యక్షు దు నలుబోలు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ప్రసన్నకుమార్‌రెడ్డి సమక్షంలో తిరిగి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు జానా వెంకటేశ్వర్లు గౌడ్, కార్తీక్, పవన్, అంజద్‌బాషా, తదితరులు ఉన్నారు.

## బృందావనంలో తెలుగుదేశం జెండాను ఎగురవేస్తాం !



**కావలి, మే 8 ప్రభాతవార్త :** కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేస్తామని కావలి ప్రముఖ వైశ్య నేత, బృందావనం హౌసింగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు, కొండబిట్రగుంట పాలకమండలి మాజీ చైర్మన్ శ్రీరామాల్యాద్రి తెలిపారు. బుధవారం 60-70 మంది కాలనీవాసులతో శ్రీరామాల్యాద్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి నివాసంలో టిడిపి మేనిఫెస్టో, సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను అందజేశారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు వస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. బృందావనం హౌసింగ్ కాలనీ అభివృద్ధిలో భాగం పంచుకున్న దివంగత వైశ్య నేత మాజీ మున్సిపల్ చైర్మన్ గ్రంధి యానాదిశెట్టి చివరి కోరికైన టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరడం జరిగిందన్నారు. తాను కాశీలో వుండగా హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కావలి పట్టణానికి, అన్ని వర్గాల వారికి సేవ చేసిన గ్రంధి చివరి కోరిక తీర్చేందుకు కావ్యను గెలిపించేందుకు అందరం సిద్ధమయ్యామన్నారు. అంతేకాకుండా బృందావనం హౌసింగ్ కాలనీలో ఇళ్ల రిజిస్ట్రేషన్ చేయించడంలో కావ్య కృష్ణారెడ్డి ప్రముఖ పాత్ర పోషించిన విషయాన్ని శ్రీరాం గుర్తు చేశారు. అందుచేత కాలనీలోని 114 గృహాల వాసులు అందరు కావ్యకు ఓటేసి గెలిపించాలని కోరారు. అన్ని రంగాలలో సేవాదాతగా పేరుతెచ్చుకున్న ఎంపి అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలన్నారు. కావ్య కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల కాంబినేషన్‌తో కావలి పట్టణంతో పాటు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్న అభిప్రాయాన్ని శ్రీరామాల్యాద్రి వ్యక్తం చేశారు. బృందావనం హౌసింగ్ కాలనీలో టిడిపి జెండాని ఎగురవేసి తమ సత్తాచాటిచెబుతామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి వెంకటేశ్వర్లు(జివి), ఉపాధ్యక్షులు రాజారమణయ్య, మోడరన్ స్టోర్స్ నరసింహారావు, పెద్దులు, అమరా నాగేశ్వరరావు, పేటేటి సుధాకర్, కోట ప్రసాద్, కుసుమ సుధాకర్, శ్రీధర్, పెట్టుగాని రమేష్, తటవర్తి నరసింహారావు, నేరెళ్ళ శివ, నేరెళ్ళ సత్యనారాయణ, వి.జి.వి.గుప్తా, మొగళ్లపల్లి రాజా, నవోదయ, అరుణోదయ, శుభోదయ, అన్నపూర్ణ మార్కెట్ల వస్త్ర వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు. శ్రీరామాల్యాద్రి తొలిసారిగా టిడిపికి ఎన్నికల ప్రచారం చేపట్టడంతో పెద్ద చర్చనీయాంశమైంది.

## ఆదరణ కేంద్రానికి వితరణ

**బిట్రగుంట, మే 8 ప్రభాతవార్త :** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అనాధ ఆదరణ కేంద్రానికి బుధవారం నాగులవరం గ్రామానికి చెందిన కాండ్ర యువనేస్తం అధ్యక్షులు కాండ్ర సతీష్‌నాయుడు 15 వేల రూపాయలు విలువ చేసే నిత్యావసర వస్తువులు అందించారని ఆదరణ కేంద్ర డైరెక్టర్ కె.సింహాద్రిరావు తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఆదరణ కేంద్రానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు దాతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాండ్ర యువనేస్తం సభ్యులు పాల్గొన్నారు.

## జెండాదిబ్బలో వృద్ధురాలి దారుణహత్య

**సంగం మే 8 ప్రభాతవార్త :** సంగం మండలం జెండాదిబ్బ ఎస్‌సి కాలనీలో సబ్బుమ్మ (60) ఏళ్ళ వృద్ధురాలు దారుణ హత్యకు గురి అయింది. ఒంటిరిగా ఇంట్లో ఉన్న వృద్ధురాలి మెడకు చీరకట్టి గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్లు తెలుస్తుందని సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు తెలిపారు. వృద్ధురాలి మెడలో సుమారు నాలుగు సవర్ల బంగారు దండమాయమైనట్లు పోలీసులు గుర్తించారు. సంఘటనా స్థలాన్ని సిఐ రవి నాయక్,ఎస్ఐ నాగార్జునరెడ్డి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కోరంలేక మండల సమావేశం వాయిదా



**కలిగిరి, మే 8, ప్రభాతవార్త :** కలిగిరి మండల సర్వసభ్య సమావేశం వాయిదాపడింది. బుధవారం జరిగిన కలిగిరి మండల సర్వసభ్య సమావేశం కోరంలేకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు మండలాధ్యక్షురాలు మెట్టుకూరి శిరీషారెడ్డి ప్రకటించారు. అధికారులు ముందుగా తెలిపిన ప్రకారం బుధవారం ఉదయం11.30 గంటలకు సభ ప్రారంభమైంది. అన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరైనారు. ఎంపిడిఓ అధ్యక్షతన సభ మొదలవగా ఎంపిపిఆధ్వర్యంలో సభను నిర్వహించారు. అయితే ఈ సమావేశంలో వేసవి కాలం కావడంతో తాగునీరు, రైతు సమస్యలు, కూలీల కోసం ఉపాధిహామీ పనులకు సంబందించి చర్చ జరగవలసి ఉంది. ఈ సమావేశంలో మండలంలోని 23 పంచాయితీల సర్పంచిలు, 12మంది ఎంపిటిసి సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, జడ్పీటీసి సభ్యులు పాల్గొనవలసి ఉన్నా ఈ సమావేశానికి పట్టుమని పదిమంది సభ్యులుకూడా పాల్గొన్నలేదు. దీనితో కోరంలేక సభను వాయిదా వేస్తున్నట్లు ఎంపిపి శిరీషారెడ్డి ప్రకటించగా సభను ముగిస్తున్నట్లు ఎంపిడిఓ తెలిపారు.

## ఎంపిటిసి రమణయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



**ఉదయగిరి, మే 8, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామంలో గండిపాలెం మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ శాసనసభ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి గెలుపుకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టిన ఆయన ప్రతి ఇంటిని సందర్శించి బ్యాలెట్ నమూనా యంత్రంతో ప్రజలకు ఓటు వేసే విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చాలా మేలు చేకూర్చే విధంగా ఉన్నాయని రాబోయే రోజుల్లో వైసీపీ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మరల సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి కొరకు కట్టుబడి ఉన్న మేకపాటి రాజగోపాల్ రెడ్డికి విజయ్‌సాయిరెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాపల్లి తిరుపతి, భాషా, జిలాని, జానీ, పాముల రాజా, గొల్లపల్లి రమేష్, అంతోని తదితరులు పాల్గొన్నారు.

## నరసారెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేసిన స్వతంత్ర అభ్యర్ది పసుపులేటి



**కావలి, మే 8 ప్రభాతవార్త :** టీం పసుపులేటి సభ్యుడు పంగా వెంగళ్‌రెడ్డి మామ సురపేద నరసారెడ్డి మృతి చెందాడన్న విషయం తెలుసుకుని బుధవారం కావలి అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్ధి పసుపులేటి సుధాకర్‌వెళ్లి మృతదేహంపై పూలవుంచి నివాళులర్పించారు. సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. పంగా వెంగళ్‌రెడ్డిని పరామర్శించారు.

## వైసీపీలో చేరిన టీడీపీ నాయకులు



**సైదాపురం, మే 8, ప్రభాతవార్త :** మండలంలో టీడీపీ నుంచి వైకాపాలోకి వరుస చేరికలు ఎక్కువ అవుతున్నాయి. ఆ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేధాలు వైసీపీకి కలిసివస్తున్నాయి. గత రెండు రోజుల క్రితం మండలంలోని మర్లపూడి గ్రామంలో టీడీపీలో అంతర్గత విబేధాలతో ఓ వర్గం నాయకులు జెండాలు తగలబెట్టి పార్టీని వీడే ఆలోచనలు చేశారు. తాజాగా బుధవారం రోజు వెంకటగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ ముఖ్య అనుచరుడు, రాపూరు మాజీ ఏఎంసీ చైర్మన్ బెల్లంకొండ మస్తాన్ నాయుడు అలాగే ఆ గ్రామ మాజీ సర్పంచ్ అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు మధ్య ఏర్పడ్డ అంతర్గత వివాదాల కారణంగా మస్తాన్‌నాయుడు టీడీపీ వీడి తన అనుచరులతో వైసీపీ కండువా వేసుకున్నారు. వెంకటగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఉదయం రామసాగరం గ్రామానికి చేరుకుని మస్తాన్ నాయుడు ఆధ్వర్యంలో గ్రామ కన్వీనర్ సరుపూరు జనార్ధన్‌నాయుడు, టీడీపీ సీనియర్ దుత్తులూరు గోపాల్‌నాయుడు, రాయపనేని వెంకటేశ్వర్లునాయుడు, పచ్చ సిద్దయ్యనాయుడు, రాయపనేని రమణయ్యనాయుడు, రాయపనేని సుబ్రహ్మణ్యంనాయుడు వారి అనుచరులను వైసీపీ పార్టీ కండువా కప్పి రామ్‌కుమార్‌రెడ్డి పార్టీలోకి సాగరంగా ఆహ్వానించారు. దీంతో సైదాపురం మండలంలో ఉన్న వైసీపీ నాయకుల్లో ఉత్సాహం మరింత రెట్టింపు అయింది. వివిధ గ్రామాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు రామసాగరం గ్రామానికి పెద్దఎత్తున తరలిరావడంతో ఆనందోత్సవం వెల్లివిరిసింది. రానున్న ఎన్నికల్లో మండలంలో వైకాపాకు పది వేల మెజార్టీతో విజయం సాధిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికల ప్రచారం నిర్వహించిన మోడీ రామాంజనేయులు



**ఉదయగిరి, మే8, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం అప్పసముద్రం గ్రామంలో జడ్పిటిసి సభ్యులు మోడి రామాంజనేయులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసే విధంగా వారిని అభ్యర్థించినట్లు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిల విజయానికి ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో వాళ్లని గెలిపించాలని కోరినట్లు తెలిపారు. గత 40సంవత్సరాలుగా ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి కుటుంబం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని విద్యకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి నేడు ఉదయగిరిని విద్యలు అగ్రగామిగా నిలిపింది అని తెలిపారు. ఉదయగిరి టూరిజం ఏర్పాటుచేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించే దిశగా రాబోయే రోజుల్లో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆయన తనయుడు మేకపాటి అభినవ్‌రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి, ఈర్ల నాగయ్య, ఈర్ల రమణయ్య, దాసరి ఆంజనేయులు, ప్రసాద్, శ్రీనివాసులురెడ్డి, రమణారెడ్డి, నరసారెడ్డి, పెంచల్‌రెడ్డి, వాకా సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు చేసే సేవలు భగవంతుని సన్నిధికి చేరుకుంటాయి

**బిట్రగుంట, మే 8 ప్రభాతవార్త :** పేదలు, అభాగ్యులకు చేసే సేవలు భగవంతుని సన్నిధికి చేరుకుంటాయని సన్నిధి టివి ఎండి గంగపట్ల దిలీప్‌కుమార్ తెలిపారు. బోగోలు మండలం ముంగమూరు జాతీయ రహదారి పక్కన వున్న భవానీ ఎడ్యుకేషన్ సొసైటీలోని పేద, దివ్యాంగ, అనాధలకు సన్నిధి టివి ఎండి గంగపట్ల దిలీప్‌కుమార్ బుధవారం పండ్లు, మిఠాయిలు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ నిర్వాహకులు కట్టిపల్లి భవానీ మాట్లాడుతూ దైవ సేవతో పాటు సామాజిక సేవలు చేస్తున్న సన్నిధి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వద్దే మధుసూదనరావు, ప్రేమ్‌నాథ్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయపాలెం వైసిపి ముఖ్యనేతలు టిడిపిలో చేరిక



**కావలి, మే 8 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం సర్వాయపాళెంకు చెందిన సింగిల్ విండో సొసైటీ అధ్యక్షులు సూరగాని బ్రహ్మయ్య, వైసిపి ముఖ్యనాయకులు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. సర్వాయపాళెంకు చెందిన బ్రహ్మయ్య, పెద్దబ్రహ్మయ్య, ఉప్పాల చిరంజీవి తదితరులు టిడిపిలో చేరారు. వారికి ఎన్డీఎకూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి కావ్యకృష్ణారెడ్డి టిడిపి కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**చలంచర్ల వైసిపి ముఖ్యనేత కేశినేని శీనయ్య టిడిపిలో చేరిక...** కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామానికి చెందిన వైసిపి ముఖ్యనేత కేశినేని శీనయ్య బుధవారం టిడిపిలో చేరారు. ఆయనకు టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలోకి వచ్చే నాయకులతో టిడిపి బలపడిందని భారీ మెజార్టీ సాధించడం ఖాయమని తెలుగుతమ్ముళ్లు తెలిపారు.

## వైసిపి అభ్యర్ధులను ఆదరించండి



**సీతారామపురం మే 8 ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ విజయభేరి మ్రోగించి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ పి.సి అల్లూరు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం కొట్టాలు, నారాయణమ్మపేట లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రతి ఇంటికి తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను వివరిస్తు మ్యానిపెస్ట్‌లో అదనంగా పొందుపరిచిన పథకాలు, అదనపు లబ్ధిని తెలియజేస్తు దమ్మి ఈవిం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తు వైసిపి అభ్యర్ధుల తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతిపక్షనాయకుడు చంద్రబాబునాయుడు చెప్పే కల్లబొల్లిమాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. చంద్రబాబును మిత్రపక్షాలు సైతం నమ్మరని తెలిపారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్ధి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి,ఎంపి అభ్యర్ధి వేణుంబాక విజయసాయిరెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. నవీన్‌రాకేష్,ఓంకారం శ్రీహరి, తదితర కార్యకర్తలు పాల్గోన్నారు.

## మానవత్వం సజీవంగా ఉండాలన్నదే ప్రపంచ రెడ్‌క్రాస్ నినాదం



**కావలి, మే 8 ప్రభాతవార్త :** మానవత్వం సజీవంగా వుంచాలి అనేదే ఈ ఏడాది ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవ నినాదమని కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ భవనంలో ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. రెడ్‌క్రాస్ సభ్యులు, సిబ్బంది కలిసి రెడ్‌క్రాస్ ఉద్యమ స్థాపకులు సర్ హెన్రీడ్యునాంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బెజవాడ మాట్లాడారు. నిస్సాహాయస్థితిలో వున్న సాటి మనిషిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు.అదే మానవత్వాన్ని సజీవంగా వుంచడమన్నారు. రెడ్‌క్రాస్ ప్రపంచ వ్యాప్తంగా రక్తకేంద్రాలు, ఆసుపత్రులు, విపత్తు సంసిద్ధతా బృందాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్ధి దశలోనే ఆరోగ్యం, సేవ,అంతర్జాతీయ స్నేహం వంటి మానవతా కార్యక్రమాలు పట్ల అవగాహన కల్పించడానికి జూనియర్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ విభాగాలను విద్యాసంస్థలలో ఏర్పాటు చేస్తుందని తెలిపారు.

**ఆర్టీసి బస్టాండ్‌లో మజ్జిగ పంపిణీ.** కావలి ఆర్టీసి బస్టాండ్‌లో రెడ్‌క్రాస్ నిర్వహిస్తున్న మంచినీటి చలివేంద్రంలో సోము శ్రీనివాసులురెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ప్రయాణికులకు, ఆర్టీసి సిబ్బందికి మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్, సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, కె.హరినారపరెడ్డి, బి.ఎస్.ప్రసాద్,డి.పద్మావతి, వి.మధుసూదన్‌రెడ్డి, యం.వేణుగోపాలరావు, ప్రముఖ సంఘ సేవకుడు సోము శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులకు వెళ్లే వారికోసం 255 బస్సులు



**నెల్లూరు అర్బన్,మే8,ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మే 13న పోలింగ్ విధులు కేటాయించబడిన పోలింగ్ అధికారులు,సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు 255ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎం.హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో వివిధ బస్టాండ్ల నుండి సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల విదులు నిర్వహించేందుకు వెళ్లనున్న పోలింగ్ అధికారులు,సిబ్బంది ఇబ్బందులు లేకుండా సులభంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా అన్ని మార్గాల్లో రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు.ఈ నెల 12వ తేదీ ఉదయం 6గంటలకు సంబంధిత బస్టాండ్ల నుండి బస్సులు బయలుదేరతాయని,అదేవిధంగా 13వ తేదీ రాత్రి 10:30, 11:30,12:30గంటలకు తిరుగు ప్రయాణమవుతాయని చెప్పారు.బస్సులు బయలుదేరు వివరాలు నెల్లూరు మెయిన్ బస్టాండ్ నుండి కందుకూరుకు 19బస్సులు,కావలికి 23బస్సులు,ఆత్మకూరుకు 18బస్సులు,ఉదయగిరికి 27బస్సులు,సర్వేపల్లికి 16బస్సులు బయలుదేరుతాయి.కావలి మెయిన్ బస్టాండ్ నుండి కందుకూరుకు 4బస్సులు,ఆత్మకూరుకు 8బస్సులు,కోవూరుకు 5బస్సులు,నెల్లూరుకు 9బస్సులు,సర్వేపల్లికి 5బస్సులు,ఉదయగిరి 5బస్సులు బయలుదేరుతాయి.ఆత్మకూరు బస్టాండ్ నుండి కావలికి 6బస్సులు,కందుకూరుకు 8బస్సులు,కోవూరుకు 6బస్సులు,నెల్లూరు 12బస్సులు,సర్వేపల్లికి 6బస్సులు, బయలుదేరుతాయి.ఉదయగిరి మెయిన్ బస్టాండ్ నుండి కావలికి 8,కందుకూరుకు 6,కోవూరుకు 6,నెల్లూరు 11,సర్వేపల్లికి 5,ఆత్మకూరుకు 7 బస్సులు బయలుదేరుతాయి.ఎన్నికల విధులు కేటాయించబడిన పోలింగ్ అధికారులు,సిబ్బంది అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

## కొలతల ప్రకారం పనులు చేయించండి ఎంపీడీఓ కృష్ణకుమారి



**వరికుంటపాడు,మే8,ప్రభాతవార్త :** జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీలు చేత నిర్ణీత కొలతల ప్రకారం టెక్నికల్ అసిస్టెంట్‌లు పనులు చేయించాలని ఎంపీడీవో టి.రవికుమారి అన్నారు.బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బంది సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు 300రూపాయలు కూలీ గిట్టుబాటు అయ్యేలా కొలతలు ప్రకారం పనులు చేయించాలన్నారు.అర్హులైన జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో అజాంఖాన్, టిఏలు మూర్తి,హరి,ఏడుకొండలు,బిఎఫ్‌టి హనుమంతు,క్షేత సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల సురేష్ గెలుపుకై ఎమ్మార్పీఎస్ నేతలు ముమ్మర ప్రచారం



**వరికుంటపాడు,మే8,ప్రభాతవార్త :** ఎన్డీఏ కూటమి అభ్యర్ధుల గెలుపే లక్ష్యంగా బుధవారం వరికుంటపాడు మండలంలోని దక్కునూరు,కొండారెడ్డిపల్లి,రామాపురం,వరికుంటపాడు,ఎస్సీ కాలనీల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు తాతిపూడి మోషే మాదిగ ఆధ్వర్యంలో మండలంలోని దక్కునూరు, కొండారెడ్డిపల్లి, రామాపురం, వరికుంటపాడు ఎస్సీ కాలనీల్లో ఎమ్మార్పీఎస్ నేతలు గడపగడపకు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఎన్డీఏ కూటమి అభ్యర్ధుల గెలుపుకై మాదిగల కృషి చేయాలని అదేవిధంగా ఎన్డీఏ కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్ధి కాకర్ల సురేష్ గెలుపు ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు.ఎస్సీ వర్గీకరణపై స్పందించిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాదిగల ఓటు అడిగే హక్కు లేదని మనల్ని మోసం చేసే వారికన్నా మన ఎస్సీ వర్గీకరణకు అండగా నిలిచిన టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పక్షాన నిలవాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డకు ఉందని ఎస్సీ వర్గీకరణపై స్పదంచిన జగన్‌మోహన్‌రెడ్డి మాదిగలు చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు తాతపూడి డేవిడ్,కాకి అంకయ్య, కాకి నీవన్,నందిపాటి అకిల్,నందిపాటి అవినాష్,నందిపాటి సుమంత్,బొద్దు జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## 11న సాయంత్రం 6 గంటల వరకే ప్రచారానికి అనుమతి



**నెల్లూరు అర్బన్,మే8,ప్రభాతవార్త :** ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6గంటల వరకే ఎన్నికల ప్రచారానికి అనుమతి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు.బుధవారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్‌కు 48గంటలముందు భారత ఎన్నికల సంఘం పేర్కొన్న అన్ని నిబంధనలను రాజకీయపార్టీల అభ్యర్ధులు తప్పకుండా పాటించాలన్నారు. 11వ తేదీ సాయంత్రం 6గంటలకు ప్రచారానికి అనుమతి ఉంటుందని,ఆ తరువాత ఎటువంటి మైకులు,జనం లేకుండా కేవలం నలుగురితో మాత్రమే ఇంటింటికి వెళ్లి సైలెంట్‌గా ప్రచారం చేసుకోవాలన్నారు.బయటి నియోజకవర్గాల నుండి వచ్చిన వారు జిల్లాను విడిచివెళ్లాలని,అన్ని కళ్యాణ మండపాలు,లాడ్జీల్లో ముమ్మరంగా తనిఖీలు చేపడ్తామన్నారు. పోలింగ్‌రోజున కేవలం 3వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.పోలింగ్ రోజు 200మీటర్ల దూరంలో ఒక బూతును రాజకీయపార్టీ ఏర్పాటు చేసుకోవచ్చునని, ఆ బూత్‌లో కేవలం టేబుల్,రెండు చైర్లు,ఒక బ్యానరు మాత్రమే ఉండాలన్నారు.ఈ నెల 7వ తేదీ నాటికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా 19542మంది ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకోవాల్సి ఉందన్నారు. గురువారం అన్ని ఆర్వో కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ సెంటర్లు పనిచేస్తాయని,ఇంకా పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయని వారు వినియోగించుకో వాలన్నారు.బుధవారం రెండోవిడత 85సంవత్సరాలు పైబడి వృద్ధులు,వికలాంగుల అనుమతి మేరకు వారి ఇంటి వద్దకే వెళ్లి అధికారులు ఓటు సేకరించే కార్యక్రమం కూడా ప్రారంభమైందని కలెక్టర్ చెప్పారు.ఎన్ని కలకు సంబంధించిన ప్రతి అంశాన్ని అత్యంత పారదర్శకంగా చేపడుతున్నామని,ఎన్నికల ప్రక్రియను సంబంధించి జిల్లా యంత్రాంగం చేపడుతున్న అన్ని కార్యక్రమాల్లో రాజకీయపార్టీల ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ ఈ సందర్భంగా వారిని కోరారు. ఈ సమావేశంలో డిఆర్‌వో లవన్న,టిడిపి ప్రతినిధులు రసూల్,హరికృష్ణ,వైసీపీ నుండి విజయ్,కాంగ్రెస్ నుండి బాలసుధాకర్,ఎలక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో మద్యం నిషేధం

**మనుబోలు, మే 8, ప్రభాతవార్త :** 2024 ఎన్నికల్లో మద్యం పంపిణీ ఇబ్బంది తప్పింది. ఎలక్షన్‌లు అంటే మద్యం కీలక పాత్ర వహిస్తున్న సంగతి తెలిసిందే. ఎన్నికల కమిషన్ కఠిన ఆంక్షలతో అభ్యర్ధుల ఎన్నికల ప్రచారంలో మద్యం లేకపోవడం విశేషం. 2019 ఎన్నికలకు ఇప్పటి ఎన్నికలకు మద్యం ఖర్చులో చాలా తేడా కనిపిస్తుంది. ఎన్నికల కఠిన ఆంక్షల వల్ల ప్రభుత్వ దుకాణాల్లో మద్యం దొరక్క బయట రాష్ట్రాల నుండి తెచ్చుకునే వీలు లేక అభ్యర్ధులు మద్యం జోలికి పోవడం లేదు. మందుబాబులు కూడా ప్రచారంలో మద్యం జోలికి వెళ్ళడం లేదని చెప్తున్నారు.


# Format C-1

( for candidate to publish in Newspapers, TV )

**Declaration about criminal cases**

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the candidate : RAMIREDDY PRATAP KUMAR REDDY., (Opp Anjaneya swamytemple, Musunuru, Kavali, SPSR Nellore)

Name of political party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (Independent Candidates should write "Independent" here)

Name of Election : ASSEMBLY GENERAL ELECTION-2024

Name of the Constituency : 114 - KAVALI

I, RAMIREDDY PRATAP KUMAR REDDY (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

* (A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No and dated | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Hon'ble Spl Court for trail of elected MP's and MLA's at Vijayawada | Crime No. 49/2019 of Kavali 1 Town PS, CC No.11/2022 | Charge Sheet Filed | Section 171 (C) , 188 r/w 34 IPC and 127 of RP Act. Infringement of Model code of Conduct |
| 2 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 36 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |
| 3 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 37 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |
| 4 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 54 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |
| 5 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 55 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |
| 6 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 38 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |
| 7 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 39 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |

* (B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & Date(s) of Order (S) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| Nil | Nil | Not Applicable | Not Applicable |

**Sd/- RAMIREDDY PRATAP KUMAR REDDY**
**(114 KAVALI ASSEMBLY CONSTITUENCY)**


## చెప్పుకునేందుకు చేసింది ఏమీ లేక చేతగాని ఆరోపణలు



**నెల్లూరు రూరల్,మే 8,ప్రభాతవార్త :** 9 సంవత్సరాల శ్రీధర్ రెడ్డి అభివృద్ధి, 9 నెలల ఇన్చార్జిగా నేను చేసిన అభివృద్ధికి తేడా గమనించి ఓటు వేయండి అవకాశం ఇవ్వండి 1500 కోట్లతో నెల్లూరు రూరల్ అభివృద్ధి చేసి చేపిస్తా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్ధి ఆదాల ప్రభాకర్ రెడ్డి 9 సంవత్సరాలు శాసనసభ్యులుగా పనిచేసిన శ్రీధర్ రెడ్డి నియోజకవర్గంలో ఫలానా అభివృద్ధి కార్యక్రమాన్ని నేను చేశాను అని చెప్పుకునే దానికి ఏమీ లేక నిరంతరం అభివృద్ధిని ఆకాంక్షించే తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్ధి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రజలందరు ఒక్కసారి గడిచిన తొమ్మిది సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధికి, తాను ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న 1 సంవత్సరంలో జరిగిన అభివృద్ధికి తేడాను కుటుంబ సభ్యులతో కలిసి చర్చించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే అభ్యర్ధి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి రూరల్‌ను రూ. 1500 కోట్లు రూపాయిల నిధులఉ తీసుకొచ్చి నెంబర్ 1 నియోజకవర్గంగా అభివృద్ధి చేసి చూపిస్తానని రూరల్ వైసిపి అభ్యర్ధి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం రూరల్ నియోజకవర్గంలోని 36వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ పిండి శాంతి శ్రీ, డివిజన్ ఇన్చార్జి పిండి సురేష్ తదితరులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల రోడ్ షో కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్ధి ఆదాల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అభ్యర్ధి ఆదాల ప్రభాకర్ రెడ్డికి 36వ డివిజన్ వైసిపి శ్రేణులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. మే 13వ తేది జరగనున్న సాధారణ ఎన్నికల్లో రూరల్ ఎమ్మెల్యే అభ్యర్ధిగా తనను నెల్లూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్ధిగా విజయసాయిరెడ్డికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్ధి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జూనియర్ సెలక్షన్ కమిటీ సభ్యులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, నియోజకవర్గం పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు లంకా రామశివారెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, ఏసు నాయుడు, 36వ డివిజన్ వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రంధాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మీ

**ఉలవపాడు, మే 8, ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మీ బుధవారం ఉలవపాడులోని శాఖా గ్రంధాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంధాలయంలోని రికార్డులను పరిశీలించారు. గ్రంధాలయ అభివృద్ధి గురించి కొన్ని సూచనలు చేస్తూ ధరావత్తు సభ్యులను ఎక్కువ మందిని చేర్పించి పిల్లలు ఎక్కువగా గ్రంధాలయాన్ని ఉపయోగించుకునేలా కార్యక్రమాలు చేయాలని, మండల పంచాయతీల లో మనకు రావాల్సిన సెస్ వసూళ్లు చేయాలని ఆదేశించారు. తనిఖీ పట్ల కార్యదర్శి సంతృప్తి వ్యక్తం చేశారు.

## నెల్లూరు రూరల్ నుండి జనసేన లో చేరిన యువత



**నెల్లూరు,మే8 ప్రభాతవార్త-విద్య** బుధవారం స్థానిక 25వ డివిజన్ జనసేన నాయకులు కుడుముల సురేష్ ఆద్వర్యంలో రూరల్ యువత జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్ సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువా కప్పి సాధరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా గనుకుల మాట్లాడుతు తమ అధినేత పవన్ కళ్యాణ్ అత్యున్నత విలువలు కలిగిన నాయకులన్నారు. ఐక్యరాజ్య సమితి నుండి పిలుపు రావటమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శని కొనియాడారు. రాష్ట్రంలోని ప్రజల సమస్యలను సమగ్రంగా తెలిసిన నేత తమ పవన్‌అని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయినా , అదరక బెదరక, పార్టీ కోసం, ప్రజల సంక్షేమం కోసం నిలబడి సుమారు రూ.50కోట్ల సొంత నిధులను పేదలకు పంచారని గుర్తుచేవారు. వ్యతిరేఖ ఓట్లు చీల్చకుండా రాష్ట్రాన్ని కాపాడేందుకు నడుం బిగించారన్నారని తెలిపారు. పవన్ ఆశయాలు నచ్చి యువత భారీగా తమ పార్టీలో స్వచ్చందంగా చేరటం సంతోషంగా ఉందని, పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు లబిస్తుందన్నారు. ప్రజలు వైకాపాను సాగనంపాలని, ఎన్‌డిఏ కూటమిని భారీ మెజారిటీతో ఆశీర్వదించాలని కోరారు. జిల్లాలో నెల్లూరునగర,రూరల్, ఎంపీల్లో పోటీ చేస్తున్న అవితీని మరక లేని అభ్యర్ధులను గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలో లక్షా వెయ్యి నగదు పట్టివేత

**కావలి, మే 8 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల తనిఖీలలో ఒక స్కూటీలో రాత్రి లక్షా వెయ్యి రూపాయలు నగదును పట్టుకున్నారు. కొంతమంది వ్యక్తులు ఎన్నికలలో నగదును పంచుతున్నారని 112కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదును పురస్కరించుకుని టు టౌన్ పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఒక స్కూటిలో చట్టవిరుద్దంగా లక్షా వెయ్యి రూపాయలు వున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నగదును ఫైయింగ్ స్క్వాడ్‌కు అప్పజెప్పినట్లు తెలిపారు. నగదును తరలిస్తున్న బెజవాడ వేణు, బెజవాడ వెంకయ్యలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## వైసిపిలో భారీగా చేరికలు కండువాలు కప్పి ఆహ్వానించిన విక్రమ్‌రెడ్డి



**అనంతసాగరం, మే 8, ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గంలో టిడిపి నుంచి వైసిపిలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి టిడిపి ఇతర పార్టీల నుంచి నాయకులు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. అనంతసాగరం మండలం లింగంగుంట వైసిపి నాయకులు రాఘవరెడ్డి , చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్, ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో 30కుటుంబాలు వైసిపిలో చేరారు. అనంతసాగరం టిడిపి సీనియర్‌నాయకుడు బట్రెడ్డి బాలిరెడ్డి, వల్లూరు వెంకటరమణారెడ్డిలు వైసిపిలో చేశారు. సోమశిల వైసిపి నాయకులు మరో 30నాయీబ్రాహ్మణ కుటుంబాలకు చెందిన వారు వైసిపిలో చేరారు. ఏఎస్‌పేట మండలం సిబివరంకు చెందిన సంవత్‌నగర్ కాలనీవాసులు 10కుటుంబాల వారు వైసిపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**ఎమ్మెల్యే మేకపాటి పరామర్శ :** ఇటీవల పెన్నానదిలో ఈతకు వెళ్ళి మృతిచెందిన ఇద్దరు అన్నదమ్ముల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మేకపాటి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## విజయసాయిరెడ్డి,ప్రసన్నకుమార్‌రెడ్డి దోపిడిదారులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విమర్శ



**బుచ్చి మే 8 ప్రభాతవార్త** వైసిపి ఎంపి అభ్యర్ధి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇద్దరు అవినీతి పరులని దోపిడి దారులని కోవూరు నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్ధి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విమర్శించారు.బుచ్చిరెడ్డిపాళెం చెన్నూరురోడ్డులో జరిగిన రోడ్డు షోను ఉద్దేశించి ఆమె మాట్లాడుతు విజయసాయిరెడ్డి విశాఖపట్టణాన్ని అంతా దోచేశాడని,ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కోవూరు ని దోచేశాడని ఆమె తీవ్రంగా విమర్శించారు. కోవూరు నియోజకవర్గంలో మొట్టమొదటి సారి ఒక మహిళ ఎమ్మెల్యే అభ్యర్ధిగా పోటీ చేస్తే వోర్చుకోలేక సంస్కారం లేకుండా తీవ్రంగా విమర్శలు చేస్తున్నారని అటువంటి వారికి బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. కోవూరులో గ్రావిల్‌దోపిడి,ఇసుక దోపిడి,మాఫియా, కమీషన్ల మయం చేశారని విమర్శించారు. చెన్నూరురోడ్డును ఇష్టానుసారంగా పగలగొట్టి వ్యాపారస్తులకు తీవ్రంగా నష్టం చేశారని ఆమె పేర్కున్నారు.ప్రవేటు వ్యక్తులు దౌర్జన్యంగా పగలగొట్టారని ఆమె చెప్పారు.మున్సిపాల్టీలో సక్రమంగా లైట్లు లేవు,డ్రైనేజి వ్యవస్త అస్తవ్యస్తంగా ఉంది 5 సంవత్సరాలలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ఆమె సవాల్ విసిరారు. మేము నాయకుల్ని డబ్బులు ఇచ్చి కొంటున్నామని ఆరోపిస్తున్నారు. అలాంటి పరిస్థితి మాకు లేదని ఆమె చెప్పారు. కోవూరు నియోజకవర్గంలో ప్రతి మహిళ నాకు అండగా ఉంది మే నెల 13 వ తేది తీర్పు ఇవ్వబోతున్నారని అన్నారు. ఎమ్మెల్యే ని దోపిడి గురించి ప్రశ్నిస్తే నన్ను ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని ఆమె విమర్శించారు. వైసిపి నాయకుల అవినీతిని బయటకు తీస్తానని ఆమె హెచ్చరించారు. బుచ్చిలో మాస్టర్ డ్రైనేజి కావాలని కోరారు. యువతకు ఇండోర్ స్టేడియం అడిగారు అవ్వన్ని ప్రభుత్వం వచ్చిన వెంటనే ఏర్పాటు చేస్తానని అన్నారు. అనంతరం ఎంపి పార్లమెంట్ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు ప్రజలు ఎక్కడికి వెళ్లినా తెలుగుదేశం పార్టీ అభ్యర్ధులకు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. వైసిపి హయంలో ఐదు సంవత్సరాలలో ఒక్క అభివృద్ధి కూడా జరగలేదని అన్నారు.చంద్రబాబు అభివృద్ధికి బ్రాండ్ అని అన్నారు. విజయసాయిరెడ్డి చార్జిషీటు,నాది క్లీన్‌చిట్ అని ఆయన అభివర్ణించారు. ప్రజలందరు టిడిపి పాలన కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. అనంతరం టిడిపి జాతీయ అధికార ప్రతినిధి ఎంపి అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని,ఎమ్మెల్యే అభ్యర్ధి ప్రశాంతిరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. బుచ్చిరెడ్డిపాళెంని మున్సిపాల్టీ చేసేందుకు మానాన్న పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఫైల్‌పట్టుకొని తిరిగేరని అన్నారు. నగరపాలక పంచాయితీ అయిన తరువాత ఇంటి పన్నులు పెరిగాయి తప్ప అభివృద్ధి జరగలేదని విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో ఇండ్ల స్థలాల కేటాయింపులో తీవ్ర అవినీతి జరిగిందని విమర్శించారు.తెలుగుదేశం ప్రభుత్వం వస్తే అవినీతి చేసిన వారినెవ్వరిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులుమండలపార్టీ అద్యక్షులు ఎంవి శేషయ్య, నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,సూరా శ్రీనివాసులురెడ్డి,జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, రామానాయుడు,తాళ్ళనరసింహస్వామి,చిలకాబాలకుమార్, బండ్ల కొండయ్య, తిరువాయిపాటి నందకుమార్ , దుగ్గిశెట్టి హరినాద్, బిజెపి నాయకులు రామిశెట్టి మోహన్,కాసా శ్రీనివాసులు, జనసేన మండల అద్యక్షులు మాదవ్, టిడిపి నాయకులు వల్లూరు శ్రీనివాసులు, సొల్లేటి ప్రభాకర్, ఇమ్మడిశెట్టి సుబ్బారావు,ఇమ్మడిశెట్టి గోవిందయ్య,వాయిగుండ్ల సుధీర్ తదితరులు పాల్గొన్నారు. కొత్తబస్టాండ్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు పెద్దఎత్తున ర్యాలీని నిర్వహించారు. నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

## వైసిపి అధికారం.. సామాన్యుల జీవితం దుర్భరం



**నెల్లూరు, మే 8, ప్రభాతవార్త – వైద్యం :** జగన్మోహన్ రెడ్డి వైసిపి పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి సామాన్యుల జీవితం అతి దుర్భరంగా తయారైందని, అందుకు నిదర్శనం పెరిగిన నిత్యావసర ధరలేనని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి నగర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు షరణి విమర్శించారు. బుధవారం స్థానిక 11వ డివిజన్ పరిధిలోని సరస్వతి నగర్‌లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా షరణి పాత్రికేయులతో మాట్లాడుతూ చంద్రబాబు నారాయణలు అభివృద్ధి ప్రధాతలని, అహర్నిశలు రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడే వారిని గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. మరి కొద్ది రోజులు ఓపిక పడితే తెలుగుదేశం ప్రభుత్వం రావడం ఖాయమని ఆమె ఖరాకండిగా చెప్పారు. నిత్యావసరాల ధరలను వైసిపి ప్రభుత్వం ఇష్టానుసారంగా పెంచేసిందని, కూరగాయలు, బస్సు చార్జీలు ఇతరత్రా అనేక రకాలుగా సామాన్యుడిపై పెనుభారం మోపిందన్నారు. టిడిపి హయంలో కరెంటు చార్జీలు నెలకు కేవలం రూ. 200 మాత్రమే వచ్చేదని ప్రస్తుతం రూ.1000 కరెంట్ బిల్లు రావడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ధరలను నియంత్రించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఉచితంగా అందించిన ఇసుకను, వైసిపి నాయకులు లక్షల రూపాయిలకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా నారాయణని ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె స్థానికులను కోరారు.

## ప్రశాంతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూనె మల్లికార్జున యాదవ్



**నెల్లూరు, మే 8, ప్రభాతవార్త – వైద్యం :** టిడిపి, జనసేన, బిజేపిల కూటమి కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి, బుధవారం నగరంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న రాజ్య సభ సభ్యుడు, ఎంపి అభ్యర్థి అయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్న వైసిపి నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్, వీపిఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ వేమిరెడ్డి దంపతులు సేవాభావం కలవారని వారిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ్డి సంక్షేమ పథకాలు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి : ప్రసన్న



**కొడవలూరు మే 8 ప్రభాతవార్త:** పెద్ద ఎత్తున పేదలకు సంక్షేమ పథకాలు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని అంతేకాక ఎన్నికల కురుక్షేత్రం మొదలైందని, పేదల మధ్య పెత్తనందారులకు జరిగే ఎన్నికల పోరాటంలో పేదలు, మహిళలు జగన్మోహన్‌రెడ్డి పక్షానా ఉన్నారు అని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కోవూరు నియోజవర్గంలోని కొడవలూరు మండలంలోని సాయప్పనగర్, నాయుడుపాలెం, గౌతమ్ నగర్, గండవరం గ్రామాల నందు బుధవారం కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి, డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావుతో మరియు స్థానిక వైసీపీ నాయకులతో, కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి, వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. ఎన్నికలు వచ్చేసరికి పగటి వేషగాళ్ళు, రక రకాల వేషాలతో గ్రామాల్లో తిరుగుతున్నారు అని అన్నారు. అయితే కరోనా కష్టకాలల్లో, వీరంతా వచ్చి, ఏమి చేశారు అని ప్రశ్నించారు. గడప – గడప మన ప్రభుత్వంలో ప్రతి గడపను తొక్కి, ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించామని, ఒక వేళ్ల సంక్షేమ పథకాలు అందని వారికి, ఏ సమస్యల కారణాలను అధికారు వద్ద తెలుసుకోని, వారికి సంక్షేమం వచ్చే విధంగా చేశామని అన్నారు. అంతేకాక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలుకు ఎల్లవేళల అండాగా ఉంటామని తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డిని అడ్డు పెట్టుకొని చాలా సంసాదించు కున్నారు అని అన్నారు. అయితే ప్రశాంతిరెడ్డికి నెల్లూరు సిటీలో ఎమ్మెల్యే సీటు, ఇవ్వకుండా కందుకూరులో బీసీ అభ్యర్థికి, నెల్లూరు సీటీలో ఒక మైనారిటీ అభ్యర్థులకు టికెట్ ఇచ్చారని పార్టీని వదలి పెట్టి పోవడానికి కారణం అని తెలిపారు. ఒక్క రెడ్డి సామాజిక వర్గం వాళ్లే రాజ్యం ఏలాల.!! మిగిలిన కలాలకు రాజ్యం ఏలకూడదా అని అవేదన వ్యకం చేశారు, బీసీలు, ఎస్టీలు, ఎస్సీలు నేరుగా మా ఇంటికి వచ్చి నేరు నా ప్రక్కన కూర్చుంటారు, నాతో మాట్లాడే అవకాశం ఉంటుందని తెలిపారు. అయితే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇంటి వద్ద అటువంటి పరిస్థితి లేదన్నారు. ఏ నాయకుడు, మీకు దగ్గరగా ఉన్నారు, మీ సమస్యలు, ఎవ్వరు తీర్చ కలుగుతారు అని క్కసారి కుటుంబ సభ్లుతో కలసి అలోచించండి అని కోరారు. కాబట్టి తిరిగి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా, ఎంపీగా విజయసాయిరెడ్డిని,, నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కావున మీ ఓటును ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, నాయుడు పాలెం గ్రామం నాయకుడు మరియు మారంరెడ్డి నారసింహారెడ్డి, మాగుంట గిరిధర్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, చింతా చలపతి, గండవరం గ్రామ నాయకులు ఎంపీటీసీ అడపాల మోహన్‌రృష్ణా రెడ్డి, గండవరం సొసైటీ అధ్యక్షులు పెనాక నాగ శ్రీనివాసులురెడ్డి, రామిరెడ్డి రాజేష్‌రెడ్డి, గౌతమ్ నగర్ నాయకులు నాగిరెడ్డి రమేష్, కలాధర్, ఆత్మకూరు చెన్నయ్య మరియు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అసలు సిసలైన ప్రజా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల తర్వాత వేమిరెడ్డి దంపతులు కనబడరని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీలో బుధవారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం అభ్యర్థి ప్రశాంతిరెడ్డి చెప్పే దొంగ హామీలు వింటే ప్రజలు పూర్తిగా నష్టపోతారన్నారు. . అదేవిధంగా తన ఇంటికి ఏ సమయంలోనైనా ఎవరైనా రావచ్చని, వారితో ఆప్యాయంగా తాను మాట్లాడతానన్నారు. అదే ప్రశాంతిరెడ్డి ఇంటికి వెళ్లాలంటే నాలుగు గేట్లు దాటుకుని వెళ్లాల్సి వస్తుందన్నారు. అక్కడ పెద్దలకు, ధనవంతులకు తప్ప సామాన్య ప్రజానీకానికి అక్కడికి వెళ్లే అర్హత లేదన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానిదే అన్నారు. ముఖ్యంగా వలంటీర్ల ద్వారా ఇంటింటికి పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. కరోనా సమయంలో ఎక్కడా కూడా సంక్షేమాభివృద్ధి ఆపకుండా చొరవ చూపిన నేత మన ముఖ్యమంత్రే అన్నారు. ఆ సమయంలో తాము, తమ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు ప్రజల మధ్యనే ఉండి వారికి కావాల్సిన నిత్యావసర వస్తువులను పంపిణీ చేశామని, ఇప్పుడు ఓట్లు అడగడానికి వస్తున్న ప్రతిపక్ష నాయకులు ఆ రోజుల్లో ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. తాను పెద్ద తప్పు చేశానని, 2019లో తమ పార్టీ అధికారంలోకి రాగానే కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులను పార్టీలో చేర్చుకున్నామని, వారంతా ఈ ఐదేళ్లు బాగా సంపాదించుకుని లక్షలకు అమ్ముడుపోయి పార్టీలో మారారన్నారు. అటువంటి వ్యక్తులను చేరదీసి తాను తప్పు చేశానని, అటువంటి వారిని ఇక నా గడప తొక్కనీనని, ఒకవేళ వస్తే మెడపట్టి బయటకు గెంటిస్తానన్నారు. ప్రభాకర్‌రెడ్డి దంపతులు పార్టీ వదిలి వెళ్లడానికి ముఖ్యకారణం నెల్లూరులో ఒక ముస్లిం అభ్యర్థికి, కందుకూరులో ఒక బీసీ అభ్యర్థికి ముఖ్యమంత్రి అసెంబ్లీ టిక్కెట్లు ఇస్తే అది కాదని పార్టీ ఫిరాయించారన్నారు. ప్రజలు ఇప్పటికైనా పూర్తిగా ఆలోచించి తమకు సంక్షేమ పథకాలు ఎవరిచ్చారు.. అనే విషయాన్ని మరోసారి పున:పరిశీలించి రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థిగా తనను ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ ఐదేళ్లలో తాము అభివృద్ధి చేసి ఉంటే.. మీకు మంచి జరిగి ఉంటే తమకు ఓటు వేయాలని ధైర్యంగా చెప్పిన ఏకైక నాయకుడు , నిజమైన ప్రజా నేత జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ా ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో ప్రజలు ప్రశాంతిరెడ్డిని ఆదరిస్తే ఈ నియోజకవర్గంలో అశాంతి నెలకొనే ప్రమాదం ఉందన్నారు. అవినీతికి పాల్పడి అక్రమంగా సంపాదించిన ప్రభాకర్‌రెడ్డికి కూడా కేసులు ఉన్నామని ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు. ఎన్నికల ముందు వచ్చిన ఈ వేమిరెడ్డి దంపతులు.. ఎన్నికలు అయ్యాక మీకు కనబడరన్నారు. నిత్యం ప్రజాసేవలో ఉంటూ 9 సార్లు నల్లపరెడ్ల కుటుంబాన్ని ఈ నియోజకవర్గ ప్రజలు ఆదరించారని, వారిదే ఈ సారి కూడా ఈ ఐదేళ్ల కాలంలో మంచి సుపరిపాలన అందించారని, రానున్న ఐదేళ్లలో మరింత మెరుగైన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తారని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, దేశంలోని అనేకమంది ముఖ్యమంత్రులు, నాయకులు అభినందిస్తున్నారన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇంటి ముంగిటికే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ఈ పథకాలే తమకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు స్టేట్ లెవల్ మాయగాడని, 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా చేసి తన సొంత వర్గానికి తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. తమ కుటుంబం 1961 నుంచి రాజకీయాల్లో ఉందని, చాలామంది ముఖ్యమంత్రులతో పనిచేశామని, జగన్‌మోహన్‌రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం వలన ప్రజలు ఎవరైనా లబ్ది పొంది ఉంటేనే మాకు మరలా ఓటు వెయ్యండి అని చెప్పన ఏకైక వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎప్పటినుంచో ఈ నియోజర్గంలో కష్టపడిన వారిని కాదని, ప్రతిపక్ష పార్టీ సంబంధం లేని వ్యక్తులను పోటీకి దించిన్నారు 6 సంవత్సరాలు రాజ్యసభ సభ్యత్వం, టీటీడీ సభ్యురాలుగా విలాసవంతమైన జీవితం గడిపిన ఈ దంపతులు కేవలం ముస్లిం మైనార్టీ టికెట్ విషయంలో పార్టీ మారారని, ఈ విషయం జిల్లా ప్రజలందరికీ తెలసని అన్నారు. కేవలం పంచాయతీలో ఈ ఐదేళ్ల పాలనలో 38కోట్ల మేర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగాయన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తాము ఇంటింటికి వెళ్లినప్పుడు ప్రభుత్వం ఇచ్చిన ఈ సంక్షేమ ఫలాలు చూసి తమకే ఆశ్చర్యం వేసిందన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కోవూరు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రశాంతిరెడ్డి నడమంత్రపు సిరి అని, . కోవూరు ప్రజలు ఎంతో చైతన్యవంతులని, డబ్బుకు అమ్ముడుపోయే వ్యక్తులు కాదన్నారు. ఇప్పటికే ప్రజలు పూర్తిగా నిర్ణయించుకున్నారని, రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. . ఈ వేమిరెడ్డి దంపతులు డబ్బులు పంచడానికి సిద్ధంగా ఉన్నారని, వారిచ్చే డబ్బులు తీసుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, , పార్టీ సీనియర్ నాయకులు గునుపాటి మిత్రారెడ్డి, రవికుమార్, చిరంజీవి, అంజన్‌రావు, కె. ప్రసాద్,సొసైటీ డైరెక్టర్ జనార్ధన్, నేతలు మహేష్, ాచిరంజీవి, . పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా జీన్ హెన్రీ డునాంట్ జన్మదిన వేడుకలు

**నెల్లూరు, మే 8, ప్రభాతవార్త – వైద్యం :** ప్రపంచంలో రెడ్ క్రాస్, రెడ్ క్రెసెంట్ ఉద్యమాన్ని స్థాపించిన



దివంగత జీన్ హెన్రీ డునాంట్ జన్మదినాన్ని స్మరించుకుని బుధవారం నగరంలోని మద్రాస్ బస్టాండ్ సమీపంలో ఉన్న, ఇండియన్, రెడ్ క్రాస్ సొసైటీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ 2024 మే 8న ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని జరుపుకుంది. మానవత్వం యొక్క స్ఫూర్తిని ప్రతిబింబించేల రెడ్ క్రాస్ వాలంటీర్లు, సిబ్బంది, భాగస్వాముల యొక్క అంచంచలమైన అంకితభావం, నిస్వార్థ సేవను గౌరవిస్తూ ఈ సంవత్సరం థీమ్, కీపింగ్ హ్యూమానిటీ అలైవ్‌ను ప్రతిధ్వనిస్తూ, రెడ్ క్రాస్ ఉద్యమం యొక్క ప్రాథమిక సూత్రాలు, మానవత్వం, నిష్పాక్షికత, తటస్థత, స్వాతంత్ర్యం స్వచ్ఛంద సేవ, ఐక్యత, సార్వత్రికతను సమర్థిస్తానని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా వాలంటీర్లు, సిబ్బంది, భాగస్వాములు ప్రతిజ్ఞను పునరుద్దరించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మజ్జిగ, మంచినీటి చలివేంద్రములను రెడ్ క్రాస్ ప్రాంగణంలో క్యాన్సర్ హాస్పిటల్, మద్రాస్ బస్ స్టాండ్, ఆత్మకూర్ బస్టాండ్, ముత్తుకూర్ గేట్ నందు నెల్లూరులోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు రోగుల పరిచారకులకు ఆహారం, నీరు అందజేసారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. రెడ్ క్రాస్ నెల్లూరు జిల్లా సెక్రటరీ పి మస్తానయ్య మానవాళిని సజీవంగా ఉంచడానికి, రెడ్ క్రాస్ సేవలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని తెలియజేసారు. ఇదే రోజు ఇంటర్నేషనల్ తులసీమియా డేను కూడా డాక్టర్ ఎస్. సీత, కన్వీనర్, రెడ్ క్రాస్ తలసేమియా దే కేర్ ఆధ్వర్యంలో థీమ్ జీవితాలను శక్తివంతం చేయడం, పురోగతిని అలింగనం చేసుకోవడం అందరికీ సమానమైన అందుబాటులో ఉండే తలసేమియా చికిత్సను ప్రతిధ్వనించారు. డాక్టర్లు హరిత, రమ్యల కృషి వారు తలసేమియా చిన్నారులకు చేస్తున్న సేవలను అభినందిస్తూ వారికి అందిస్తున్న చికిత్సలను, తలసేమియా రహితులుగా అవ్వడానికి చేస్తున్న కృషిని ప్రశంసించారు. తలసేమియా చిన్నారులను ప్రోత్సహిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలను జరిపారు. ఆటాపోటీలలో విజయం సాధించిన తలసేమియా చిన్నారులకు బహుమతులను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ కమిటీ సభ్యులు, కన్వీనర్లు, కో కన్వీనర్లు, వాలంటీర్లు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కరోనా కష్టకాలంలో అదుకున్న నాయకుడు ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి మే 8 ప్రభాతవార్త:** కరోనా కష్టకాలంలో ఇండ్లలో నుండి బయటకు రాని నాయకులు ఉన్నసమయంలో ప్రాణాలకు తెగించి ప్రజల్ని ఆదుకున్న నాయకుడు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అని సాల్మాన్‌పురం యూత్ నాయకులు జె. సాయిప్రతాప్‌రెడ్డి , సన్నపురెడ్డి మహేష్‌రెడ్డి, సగిలి చెన్నకేశవరెడ్డి, బొమ్మిరెడ్డి కొండారెడ్డి,మారంరెడ్డి సురేష్‌రెడ్డి,డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కున్నారు. మండలంలోని సాల్మాన్‌పురంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతు సాల్మాన్‌పురంలో సిమెంట్‌రోడ్లు వేసింది,డ్రైనేజిలు కట్టింది ఎవ్వరో ఒక్కసారి ఆలోచించుకోవాలని అన్నారు. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గ్రామం మీద అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని వారు విమర్శించారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా వాలింటరీ వ్యవస్థ,సచివాలయ వ్యవస్థ తీసుకొని వచ్చి ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి కావాలో హామిలు ఇచ్చి విస్మరించే వారు కావాలా అని వారు ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి రెండు కళ్ళుగా చేసుకొని పరిపాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి బలపరిచిన ఎంపి అభ్యర్థి వేణుంబాయి విజయసాయిరెడ్డిని,ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని గెలిపించాలని వారు కోరారు.

## మీ విజయమే మా గెలుపు



**నెల్లూరు, మే 8, ప్రభాతవార్త – వైద్యం :** మీ విజయమే మా గెలుపు అని నారాయణతో, జనసేన పార్టీ నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. బుధవారం నగరంలోని గోమతి నగర్‌లో ఉన్న నారాయణ క్యాంప్ కార్యాలయంలో, తెలుగుదేశం పార్టీ మంత్రి, నగర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణని, జనసేన పార్టీ నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి, నారాయణని శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి సన్మానించాడు. ఇటీవల జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ సమక్షంలో, వైసిపి నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్ జనసేన తీర్థం పుచ్చుకున్న విషయం అందరికి తెలిసిన విషయమే. నారాయణతో భేటి అయినా మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. నూనె మల్లికార్జున యాదవ్ జనసేనలోకి రావడం సంతోషకరమని సొంగూరు నారాయణ అన్నారు. ఎన్డీఏ కూటమిలో చేరే ప్రతి ఒక్కరికి సముచిత స్థానంతో పాటు గౌరవం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూనె మల్లికార్జున యాదవ్



**నెల్లూరు, మే 8, ప్రభాతవార్త – వైద్యం :** టిడిపి, జనసేన, బిజేపిల కూటమి కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, బుధవారం నగరంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న, రాజ్యసభ సభ్యుడు, ఎంపి అభ్యర్థి అయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసంలో, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్న వైసిపి నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్, విపిఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమిరెడ్డి దంపతులు సేవాభావం కలవారని వారిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## అయ్యవారిపల్లిలో 50కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరిక



**ఉదయగిరి,మే8,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం అయ్యావారిపల్లి గ్రామానికి చెందిన 50కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు.వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మూలపల్లెలో ప్రచారం చేస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేస్తే ఇక్కడ ఉండరనే బెదిరింపులకు మేము భయపడమంటూ వైసీపీని వీడి బహిరంగంగా టిడిపిలో చేరారు.దీంతో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కి కొండ కిందపల్లి గ్రామాల్లో ఎదురుదెబ్బ తగులుతుంది.ఆయన పతనానికి కూడా ఇక్కడి నుండి నాంది పలకనుంది.ఆయన వ్యాఖ్యలకు ఈ ప్రాంత వాసులు రగిలిపోతున్నారు.పల్లెపల్లెకు కాకర్ల కార్యక్రమంలో భాగంగా అయ్యావారిపల్లెకి చేరుకున్న కాకర్ల సురేష్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో మూకుమ్మడిగా గ్రామస్తులు టిడిపిలో చేరారు.వారందరికీ కాకర్ల సురేష్ టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి అహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజాసేవకులైన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,కాకర్ల సురేష్ గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న,వేగంగా అభివృద్ధి చెందాలన్నా పరిశ్రమలు రావాలన్నా నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు.మే 13న జరిగే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ అనే నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి మమ్మల్ని ఆదరించాలన్నారు.ఉదయగిరి టిడిపి మండల నాయకత్వంలో మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల్లో మాజీ సర్పంచ్ చేతల రమణయ్య,గోంట్ల రామాంజనేయులు,బీరాల శివయ్య,అరవ శ్రీనివాసులు,చేతల శ్రీ నివాసులు,కూసిపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిల్లుపాటి మల్లికార్జున,నారుబోయిన శంకరయ్య,నగర వెంకటేశ్వర్లు,బిల్లుపాటి వెంకటేశ్వర్లు,బిల్లుపాటి సాంబయ్య, పి.సురేష్, పెద్దయ్య, వెంగయ్య,రసూల్,కల్లూరి బలరామిరెడ్డి,కల్లూరుశేఖర్,కల్లూరు ఓబులమ్మ, కల్లూరు విజయరామిరెడ్డి, కల్లూరు వెంకటేశ్వరరెడ్డి,సతీష్,పందిళ్ల రామయ్య,ఖాధర్,గడ్డం రవి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమపథకాల సృష్టికర్త జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించండి



**బుచ్చి మే 8 ప్రభాతవార్త :** మంచి జరిగితేనే ఓటు వేయండి అని చెప్పే నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన బలపరిచిన నెల్లూరు ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయ సాయిరెడ్డిని, ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డిని ఆదరించాలని వేణుంబాయి సునం దరెడ్డి, కుమార్తె నేహారెడ్డి కోరారు. బుచ్చిరెడ్డిపాళెం అంబేద్కర్ నగరలో నగరపాలక చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,కోడూరు మధుసూదన్‌రెడ్డి నేతృత్వంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే తప్పే వ్యక్తి కాదని అన్నారు. మ్యానిపెస్టులో ప్రకటించిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసిన వ్యక్తి అని కోనియాడారు. వైసిపి అభ్యర్దులను గెలిపించి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు మోర్ల మురళీ,బట్టా విల్సన్,విజిలెన్స్ కమీటి సభ్యులు బట్టా ప్రవల్లిక, చింతల చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఆలోచించి ఓటేయండి-సన్నపురెడ్డి పెంచల రెడ్డి

**నెల్లూరు రూరల్,మే 08,ప్రభాతవార్త :** అధికార పార్టీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి గడిచిన ఐదేళ్లలో మేము చేసిన అభివృద్ధి సంక్షేమం ఏం చేశామో వివరిస్తూ రాబోయే రోజుల్లో ఏం చేయబోతామో చెబుతూ ప్రజల్లో ఓటు అడుగుతున్నారని వైయస్సార్సీపి నెల్లూరు నగర అధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచల రెడ్డి తెలిపారు.కానీ ప్రతిపక్ష పార్టీ నాయకులు జగన్మోహన్ రెడ్డిని తిట్టడమే పరమావధిగా పెట్టుకుని వారు ఏం చేయబో తున్నారో చెప్పలేని పరిస్థితిలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారని ఎద్దేవా చేశారు.కొత్తగా నెల్లూరు జిల్లాలో మా పార్టీ మారి తెలుగుదేశం లోకి వెళ్లిన నాయకులు సూపర్ సిక్స్ పథకాలు చెబుతున్నారు.వారు తెలుసుకోవాల్సినవి చాలా ఉన్నాయన్నారు.2014 లో మీ నాయకుడు ఇచ్చిన మేనిఫెస్టో లో పొందుపరిచిన ఒక్క హామీ అయిన నెరవేర్చరా?అని ఆయన ప్రశ్నించారు.ఇప్పుడు మీరు ఇచ్చే హామీలు మీ నాయకుడు నెరవేర్చకపోతే మాట ఇచ్చే మీరు ప్రజలకు హామీ ఇవ్వగలరని ఆయన అడిగారు.ప్రతిపక్ష నాయకులు ఓటమి భయంతో రూపకర్త ఇచ్చిన అబద్ధపు హామీలను ప్రజలకు వివరిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లో మనకి తెలియకుండా మన హూమి జగన్మోహన్ రెడ్డి తాకట్టు పెట్టేస్తాడంటూ చేస్తున్న ప్రచారాన్ని ఆయన కొట్టి పడేశారు.ఢిల్లి ముఖ్యమంత్రిని అరెస్ట్ చేసింది అలాంటిది ప్రజలకు ఇబ్బంది కలిగే యాక్ట్ జగన్మోహన్ రెడ్డి తీసుకొస్తే కేంద్ర ప్రభుత్వం ఊరుకుంటుందా అని ఒక్కసారి ప్రజలు మేధావులు ఈ విషయంపై ఆలోచించాలని ఆయన తెలిపారు.అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ నాయకులు పేద రైతులకు మంచి జరుగుతుందని మాట్లాడిన మాటల్లో ఆయన గుర్తు చేశారు.మీరు మంచి చేస్తామని చెప్పి ప్రజలకు ఓట్లు అడగండి ప్రజల్ని గందరగోళంలో పెట్టి మళ్లీ అధికారంలోకి రావాలని ప్రయత్నాలు చేయొద్దని కూటమి నాయకులకు హితవు పలికారు.గతంలో పసుపు కుంకుమ పేరుతో రాష్ట్రంలోని మహిళందరకీ 10,000 రూపాయలు అకౌంట్ లో వేస్తే అప్పుడు జగన్మోహన్ రెడ్డి ఎలక్షన్ కమిషన్ కి ఫిర్యాదు చేయలేదని ప్రజలకు ఉపయో గపడే ఏ మంచి పనైనా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అడ్డు చెప్పదన్నారు.అలాంటిది మహిళలకు ,విద్యార్థులకు,అవ్వ తాతలను,ఇదే ఎన్నికల కమిషన్ కంప్లీట్ చేసి వారికి అందాల్సిన పథకాలన్నీ



తెలుగుదేశం ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆయన అన్నారు.ప్రజల్ని ఇబ్బంది పెట్టి గెలిచి ఏం సాధిస్తారని ఆయన ప్రశ్నించారు.నెల్లూరు జిల్లా ప్రజలందరూ ఒకసారి ఆలోచించి మన జిల్లాలో విజన్ ఉన్న నాయకుడు విజయసాయిరెడ్డిని ప్రత్యేక మేనిఫెస్టివల్ తెచ్చి ప్రజలకు మంచి చేస్తానని చెబుతున్న ఆయనను ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని సన్నపురెడ్డి పెంచలరెడ్డి కోరారు.నెల్లూరు జిల్లా అభివృద్ధికి రెండు కళ్ళు లాంటి ఆదాల ప్రభాకర్ రెడ్డి,విజయసాయి రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.